ప్రజాశక్తి
ఆదివారం 10 మార్చి 2024 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

బిజెపితో పొత్తుతో టిడిపి, జనసేన శ్రేణుల్లో గందరగోళం

- ఇప్పటికే ఐదుగురు అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు
- దళిత, గిరిజన, మైనారిటీలు దూరమయ్యే అవకాశం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో బిజెపితో పొత్తు తెలుగుదేశం, జనసేన పార్టీలకు మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుందని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది రెండు పార్టీలపై భారీ స్థాయిలో ప్రభావం చూపనుందని వ్యాఖ్యానిస్తున్నారు. బిజెపితో టిడిపి, జనసేనల పొత్తు ఖరారైనట్లు ఆ పార్టీ నేతలు ప్రకటించారు. అయితే ఎవరెవరు ఎక్కడెక్కడ పోటీ చేయాలనే విషయాన్ని ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ తూర్పు, విజయవాడ సెంట్రల్, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు టీడీపీ అభ్యర్థులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఇది వరకే ప్రకటించారు. విజయవాడ సెంట్రల్‌కు మాజీ ఎమ్మెల్యే బొండా ఉమాను, విజయవాడ తూర్పుకు సిట్టింగ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావును, జగ్గయ్యపేటకు మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యను, నందిగామకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను, తిరువూరుకు కొలికపూడి శ్రీనివాసరావును ఖరారు చేస్తూ జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్‌తో కలిసి చంద్రబాబు ప్రకటించారు. మైలవరంనకు కూడా వైసిపి నుండి వచ్చిన సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌నే అభ్యర్థిగా దాదాపు ఖరారు చేయనున్నారని సమాచారం. ఇక మిగిలింది విజయవాడ పశ్చిమ సీటు. దీనిని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించాలని ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పట్టుబడుతున్నారు. దీంతో ఆ పార్టీకే కేటాయించనున్నట్లు తెలిసింది. ఇక్కడ జనసేన అభ్యర్థిగా పోతిన వెంకట మహేష్‌కు అవకాశం ఇవ్వొచ్చని ప్రచారం జరుగుతోంది. ఆయన గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఆయనకు దాదాపు 14 శాతం ఓట్లు లభించాయి. అంతకు ముందు 2009 ఎన్నికల్లో పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ నుంచి పోటీ చేసిన వెలంపల్లి శ్రీనివాస్ గెలుపొందారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజయవాడ పశ్చిమ స్థానం ముస్లిం నేత షేక్ ఆసిఫ్‌కు ఖరారు చేశారు. ఇక్కడ అత్యధికంగా ముస్లిం మైనారిటీ ఓట్లు ఉన్నాయి. దాదాపు 35వేల నుంచి 40వేల వరకు ఉంటాయి. వీరితోపాటు నగరాలు అధికంగా ఉంటారు. అయితే బిజెపి పొత్తు నేపథ్యంలో ముస్లిం మైనారిటీ ఓట్లపై ప్రభావం పడే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా మైనారిటీ వర్గాలపై బిజెపి సాగిస్తున్న దాడులు ముస్లింలకు మింగుడు పడని అంశగా మారింది. దీంతో ఆ ఓట్లు వ్యతిరేకంగా పడే చాన్స్ ఉంది. తక్కిన నియోజకవర్గాల్లో దళిత, గిరిజన, క్రైసవ వర్గాలు టిడిపి, జనసేనలకు దూరమయ్యే అవకాశం ఉంది. దేశవ్యాపితంగా పలు ప్రాంతాల్లో దళితులు, గిరిజనులు, క్రిస్టియన్లపై బిజెపి మూకలు చేస్తున్న దాడులతో ఆ వర్గాలు ఆందోళనలు చెందుతున్నాయి. ప్రతి నియోజకవర్గంలో 25వేల నుంచి 30 వేల వరకు దళిత ఓటింగ్ ఉంది. నందిగామ, తిరువూరు అసెంబ్లీ నియోజక వర్గాలు ఎస్సీ రిజర్వుడు స్థానాలు కావడంతో వీరిదే పైచేయి. దాదాపు 45వేల నుంచి 50 వేల మంది వరకు ఓటర్లు ఉంటారు. సుమారు 10 వేల వరకు ఎస్టీ ఓటర్లు ఉంటారు. తిరువూరు నియోజకవర్గంలో అయితే 35 వేల వరకు ఉంటారు. ఈ వర్గాలకు బిజెపిపై ఉన్న వ్యతిరేకత టిడిపి, జనసేనలపై పడనుంది. మెజారిటీ ఓటింగ్ వ్యతిరేకంగా పడే చాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. మరోవైపు విజయవాడ పార్లమెంట్ పరిధిలో బిజెపి ఓటర్లు నామమాత్రమే. 1998 ఎన్నికల్లో బిజెపికి 11శాతం ఓట్లు వచ్చినా 2009 ఎన్నికల్లో 1.47 శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. గెలుపు ఓటములను నిర్ణయించే వర్గాల ఓట్లు దూరమైతే తమ పరిస్థితి ఏమిటనే ఆందోళనల్లో టిడిపి, జనసేన అభ్యర్థులు ఉన్నారు.

విజయవాడ కెనాల్ రోడ్లో రథోత్సవ దృశ్యం; రథాన్ని లాగుతున్న సిపి కాంతిరాణా టాటా, దుర్గగుడి చైర్మన్ రాంబాబు, ఇఒ రామారావు తదితరులు (అంతర్‌చిత్రాల్లో)

నేత్రపర్వంగా రథోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహాశివరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం సాయంత్రం వన్‌టౌన్‌లో శ్రీకన్యకాపరమేశ్వరి రథంపై శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల రథోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా ప్రారంభించారు. అనంతరం భక్తులు, పోలీస్ అధికారులతో కలిసి రథాన్ని లాగే కార్యక్రమమంలో పాల్గొన్నారు. వేదమంత్రోచ్చారణలు, మేళతాళాలు, కళా, కోలాట నత్యాల మధ్య జనసందోహంతో ఊరేగింపు సందడిగా, నేత్రపర్వంగా సాగింది. ఈ కార్యక్రమంలో దుర్గగుడి పాలక మండలి చైర్మన్ రాంబాబు, ఇఒ రామారావు, డిసిపిలు అధిరాజ్ సింగ్ రాణా, శ్రీనివాసరావు, కె.చక్రవర్తి, టి.హరికష్ణ, ఎడిసిపిలు టి.నాగరాజు, డి.ప్రసాద్, శ్రీహరిబాబు, ఎసిపిలు, సిఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ప్లకార్డులతోబూడిద సమస్యను షర్మిల దృష్టికి తీసుకెళుతున్న స్థానికులు

'ఇందిరమ్మ అభయం' రిజిస్ట్రేషన్‌కు షర్మిల ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పుట్లమ్మ గట్టు క్యాంపులో రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల శనివారం ఇందిరమ్మ అభయం పథకం ద్వారా ప్రతినెల ప్రతి పేద కుటుంబానికి రూ.5వేలు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డు రిజిస్ట్రేషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ప్రజల మధ్యన మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయటాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా నిలబడడానికి ఈ పథకాన్ని రూపొందించిందన్నారు. ఈ పథకం అమలులోకి రావాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు షేక్ మస్తాన్ వలి, సుంకర పద్మశ్రీ, నాయకులు నరహరశెట్టి నరసింహారావు, దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, వడ్డీ సోమశేఖర్, సతీష్, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్ పాల్గొన్నారు.

షర్మిలను తాకిన బూడిద సెగ

బూడిదతో తాము పడుతున్న ఇబ్బందులను బూడిద కాలుష్య నియంత్రణ పోరాట సమితి ఆధ్వర్యాన ప్లకార్డుల ప్రదర్శన ద్వారా షర్మిల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఇబ్రహీంపట్నం పరిసప్రాంతాల ప్రజలు కాలుష్యం వలన పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈకార్యక్రమంలో పోరాట సమితి సభ్యులు చెరుకుమల్లి సురేష్, వి.ఆర్.నాగిరెడ్డి, ఎం.ఎ.హైదర్ పాల్గొన్నారు.

నగరంలో సిఎం పర్యటనకు ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్ఎ వెలంపల్లి తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : అర్హులైన వారికి నివాస స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ పత్రాలు అందించడంతోపాటు కృష్ణా కరకట్ట రెండు మూడో దశల రక్షణ గోడలతో పాటు రివర్ ఫ్రంట్ పార్క్‌ను ప్రారంభించేందుకు ఈనెల 12 లేదా 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి నగరంలో పర్యటించనున్నారు. ఆయన పర్యటన ఏర్పాట్లను శనివారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు... విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి అజిత్ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియాన్ని పరిశీలించారు.

త్వరలో ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో విజయవాడలో కవాతు నిర్వహిస్తున్న ప్రత్యేక దళాలు

మాట్లాడుతున్న ఐలు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్

వార్త మెయిన్‌లో

ప్రమాదంలో పౌర హక్కులు

'ప్రొఫెసర్ సాయిబాబా కేసు తీర్పు - ఉపా చట్టం'పై రౌండ్‌టేబుల్లో వక్తలు

వార్త మెయిన్‌లో

ఉజ్వలకు కన్నీటి వీడ్కోలు

చేయూత చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కంచికచర్ల : మహిళలను అన్ని రంగాల్లో ఆదుకు నేందుకు ముఖ్య మంత్రి జగన్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. కంచికచర్ల ఓసి క్లబ్‌లో వైఎస్‌ఆర్ చేయూత పథకం కింద నాల్గో విడత నగదును శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్ల నిండిన ప్రతి మహిళ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఏటా 18,500 చొప్పున నేరుగా మహిళల ఖాతాల్లోకి వేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. హామీ ఇచ్చిన ప్రతి సంక్షేమ కార్యక్రమాలను 5 ఏళ్ళుగా సక్రమంగా అమలు చేసిన ఘనత జగన్‌దే అన్నారు. అనంతరం అర్హత కల్గిన లబ్దిదాలుకు ఇళ్ళు స్థలాలు రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి షేక్ మలక్ బషీర్, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జన్ రావు, సర్పంచ్ వేల్పుల సునీత, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, నాయకులు పరిటాల రాము, చింతా రవి, ఎటిఎం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చేయూత, ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - వీరులపాడు : పెద్దాపురం గ్రామంలో వీరులపాడు మండల పరిధి వైఎస్‌ఆర్ చేయూత నాలుగో విడత పంపిణీ చేశారు. ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మండల పరిధిలోని 2,933 మంది అక్క చెల్లెమ్మలకు రూ.5.49 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. 2019 మంది అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ ప్రతి అక్కచెల్లెమ్మ సొంత కాళ్లపై నిలబడేలా క్రమం తప్పకుండా చేయూత సాయంతో పాటు బ్యాంకు రుణాలు ఇప్పిస్తున్నట్లు తెలిపారు. పెద్దాపురంలో జరిగిన సభలో ఆయన పాల్గొని ఇళ్ల పట్టాలు, చేయూత అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజకుమార్ ఎండిఒ శివకుమార్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీలక్ష్మి వ్యవసాయ మార్కెట్ మాజీ అధ్యక్షులు ఆవుల రమేష్ బాబు, వీర్లపాటి జడ్పిటిసి కీర్తి సౌజన్య, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

భవానీ ముక్తేశ్వర స్వామి కళ్యాణం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలం లోని ముక్త్యాల గ్రామంలో గల శ్రీ భవాని ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి శ్రీ భవాని ముక్తేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహిం చారు. ముందుగా ఏర్పాటుచేసిన మండపంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి అర్చకులు వేదమంత్రాలు నడుమ కళ్యాణాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లాతో పాటు పొరుగున గల గుంటూరు, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, సూర్యాపేట జిల్లాల నుండి వేలాదిమంది విచ్చేసి స్వామివారి కల్యాణం తిలకించారు. ఈ సందర్భంగా కెసిపి సిమెంట్స్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున కృష్ణానదిలో స్థానమాచరించిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కష్ణా నదిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అడ్డుగా పడవల ఏర్పాటు చేసి గజ ఈతగాండ్లను ఏర్పాటు చేశారు. నదిలోకి దిగలేని వద్ధులు, మహిళలు, అంగ వికలాంగులకు ఘాట్‌లోని మెట్లపై జల్లు స్నానం ఏర్పాటు చేశారు.

పర్సా సత్యనారాయణ శత జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక సత్యనారాయణపురం సిపిఎం 33వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శివాజీ కేఫ్ సెంటర్లో సిఐటియు అగ్రనాయకులు పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాలు సిపిఎం నాయకులు ఎం.మురళి అధ్యక్షతన శనివారం ఘనంగా జరిగింది. ముందుగా పర్సా సత్యనారాయణ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ సిఐటియు ఉద్యమానికి దశాబ్దాల పాటు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారన్నారు. కార్మిక ఉద్యమానికి ఎనలేని కృషి చేశారని పోరాటాలు చేసిన మహానేత కొత్తగూడెం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికై విశాఖ ఉక్కు ఉద్యమానికి తన పదవిని త్యాగం చేసిన త్యాగశీలి అని అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ

సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బాబూరావు, తదితరులు

ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం కోసం దశాబ్ద కాలం పాటు సత్యనారాయణ పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంటర్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, స్థానిక నాయకులు మోహనాచారి, సాగర్, శ్రీనివాస్, టి.ప్రవీణ్ సుప్రజా ఆశ, నాగరాజు, కోట కళ్యాణ్ ఎ.వెంకటేశ్వరరావు, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా ఎదిగేందుకే సంక్షేమ పథకాలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : సమాజంలో అసమానతలను రూపుమాపేలా.. సిఎం జగన్ పాలన ఉందని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. శనివారం 'గుడిమెట్ల' గ్రామంలోని ఎస్‌సి కాలనీలో గడపగడపకు – మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభివద్ధికి తోడ్పాటు

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ జగన్ మోహన్ రావు

అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో అంకమ్మ తల్లి తిరునాళ్ళ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రెవెన్యూ కాలనీలో అంకమ్మ తల్లి తిరునాళ్ళు ఘనంగా నిర్వహిం చారు. అంకమ్మ తల్లి భద్రకాళి సమేత

తిరునాళ్ల సందడి

వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి తిరణాల ఉత్సవాలు రెండు రోజుల పాటు నిర్వహించారు. అంకమ్మ తల్లి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా శనివారం దేవతామూర్తులకు విశేష అర్చనలు, దీక్షా స్వాములు, భక్తులు జల బిందెల ఊరేగింపు పట్టణ వీధుల్లో ఘనంగా నిర్వహించారు. తిరునాళ్ళు సందర్భంగా కూచిపూడి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలకు అన్నదానం నిర్వహించారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : కబేళా విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ఇండస్ట్రియల్ ఏరియా, కబేళా సెంటర్, ఊర్మిళా నగర్, జోజినగర్, పోలీస్ కాలనీ, టెలిఫోన్స్ కాలనీ,సితార సెంటర్, లేబర్ కాలనీ, మిథిలా నగర్,ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు , చెరువు సెంటర్, మర్రిచెట్టు సెంటర్, పెద్ద సాయి బాబా గుడి ఏరియా, రైతు బజార్ రోడ్డు, లలితా నగర్, మానవ మందిర్ రోడ్డు, టీవీ కష్ణారావు వీధి తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విజయవాడ టౌన్ కార్య నిర్వాహక ఇంజనీర్, బి.వి.సుధాకర్ శనివారం ప్రకటనలో తెలిపారు.

శివపార్వతుల కళ్యాణం

పెనుగంచిప్రోలు : స్థానిక శంభు లింగేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం రాత్రి శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. మహా శివరాత్రి పండుగ పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వాసిరెడ్డి బెనర్జీ ఆధ్వర్యంలో శివ కళ్యాణాన్ని నిర్వహించారు. ముందుగా స్వామి వారిని, అమ్మవారిని ఊరేగింపుగా తీసుకుని వచ్చి ఎదురు కోల నిర్వహించిన తదుపరి ఆలయంలో నిర్మించిన కళ్యాణ మంటపంలోకి తీసుకువచ్చారు. మాదినేని నాగకృష్ణ మూర్తి, నాదెళ్ళ శంతన్ దంపతులు కళ్యాణ పీటలపై కూర్చున్నారు. ఈ సందర్భంగా చిన్నారి మాదినేని స్నిగ్ధ నిర్వహించిన భరత నాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం లింగోద్భవ సమయంలో

ప్రత్యేకమైన పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి శాసన మండలి సభ్యుల కార్యదర్శి కోనేరు సురేష్, జెడ్‌పిటిసి నాగమణి, టిడిపి మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య, మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కష్ణమూర్తి పాల్గొన్నారు.

శ్మశాన వాటిక సమస్యపై వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎరుకుల సేన సేవా సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కుంభ అయ్యప్ప, జగ్గయ్యపేట పట్టణ ఎరుకల సేవా సంఘం అధ్యక్షుడు చదల మహేష్ శనివారం మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రీకార్ చైర్మన్ గుండా సురేంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా గిరిజన భవన్ నిర్మాణం పనుల గురించి, జగ్గయ్యపేట సత్యనారాయణ పురంలో గల శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం, హద్దుల గురించి వినతిపత్రం అందజేశారు. వెనువెంటనే వాటిని పరిశీలించి తక్షణమే ఉన్నతాధి కారులతో మాట్లాడి తగుచర్యలు తీసుకో వాలని కోరారు. దీనితో ఆయన సానుకూ లంగా

స్పందించినట్లు తెలిపారు. అనంతరం ఈ ప్రభుత్వంలో గిరిజనులకు జరిగిన మేలును వివరించే ట్రీకార్ బ్రోచర్‌ని ఆవిష్కరించిన్నట్లు తెలిపారు.

వాటర్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వైసిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి స్వర్ణాల తిరుపతిరావు ఆధ్వర్యంలో వెల్వడం గ్రామంలో శ్రీ బాల కోటేశ్వర దేవాలయం వద్ద యాత్రికులకు వాటర్ ప్యాకెట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే తిరణాలకు సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తున్నారని వారికోసం ప్యాకెట్లను అందజేస్తున్నామని అన్నారు. యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిత్యాన్నదానానికి రూ.50వేల వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలో వేదాద్రి గ్రామంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ యోగానంద లక్ష్మీ నర సింహ స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి జగ్గయ్యపేట పట్టణానికి చెందిన తాడికొండ రామారావు, అనిత దంపతులు రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామి శేష వస్త్రం, ప్రసాదం అందజేశామని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.హేమ లతా దేవి తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం కూడలి దాములూరు గ్రామంలో గ్రామీణ వైద్యులు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ మొండితో అరుణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామీణ వైద్యులు, అజయ్ ల్యాబ్, వర్షిత మెడికల్, ఎమ్మెస్ ఫార్మా.ఆర్ ఆర్ మెడికల్స్ సహకార కూడలి తిరుణాల వచ్చిన యాత్రికులకు వైద్య సేవలు అందించారు. మెడికల్ వైద్య శిబిరంలో ప్రథమ చికిత్స చేయించుకుంటూ ఈ శిబిరంలో ఒఆర్‌ఎస్ లిక్విడ్స్ కొన్ని రకాల ఔషధాలు ప్రజలకు అందించారు. గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షులు డివి.నాగేశ్వరరావు, కార్యదర్శి ప్రతాప్, దాములూరు స్థానిక గ్రామీణ వైద్యులు ఎక్స్ కోవిడ్ టెక్నీషియన్ ఇనుప నూరి రాజు, కొత్తపల్లి వీరన్న, నాగరాజు, నరసింహారావు, మౌలాబి పరిసర ప్రాంత గ్రామీణ వైద్యుల శిబిరంలో పాల్గొని ప్రజలకు సేవలందించారు. శిబిరంలో 250 మందికి పైగా పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు.

ఊర చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పర్యాటక కేంద్రంగా ఊర చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా 40 లక్షలతో ఫుట్ పాత్ నిర్మించామని, మరొక 40 లక్షలతో చుట్టూ ప్రహరీపై విద్యుత్‌లైట్లు ఏర్పాటు చేశామని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ఊర చెరువు అభివద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణ పౌరుల కోసం ఏర్పాటుచేసిన వాకింగ్ ట్రాక్ సుందరీకరణ పనులలో భాగంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు గాను అందమైన ఆకర్షణీయమైన మొక్కలను వాకింగ్ ట్రాక్‌కు ఇరువైపులా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చెరువు అభివద్ధి పనులకు సంబంధించి చెరువు చుట్టూ ప్రహరీ, వాకింగ్ ట్రాక్ తదితర నిర్మాణ పనులు రూ.40 లక్షలతో పూర్తి చేసినట్లు తెలిపారు.

బిజెపికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలి : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు

ప్రజాశక్తి-గన్నవరం: రానున్న ఎన్నికల్లో బిజెపి దాని మద్దతుదారులను ఓడించేలా ప్రజలను చైతన్యవంతులు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు కోరారు. శనివారం రాత్రి గన్నవరం మండలం దావాజీగూడెం గ్రామంలో జరిగిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న దుష్పరిణామాలను అందరికీ అర్థమయ్యేలా చెప్పాలన్నారు. దళితులు, మైనార్టీలకు, ముఖ్యంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. రాష్ట్రంలోని పాలక పార్టీ, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెడుతున్నాయని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసారని, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ దుష్పరిణామాలను ప్రజలందరికీ అర్థమయ్యేలా చెప్పాల్సిన అవసరం కమ్యూనిస్టులపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో మిత్రపక్షాల మద్దతుతో సిపిఎం పోటీ చేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో మీరా ఖాన్, మల్లంపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక ఆక్రమణ దుర్మార్గం : వైవిబి

ప్రజాశక్తి-ఉయ్యూరు: కంచె చేను మేసిన చందంగా అధికార పార్టీ నేతల అండదండలతో క్రైస్తవ శ్మశానాలు ఆక్రమించడం దారుణమని మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం నిరాహార దీక్ష చేస్తున్న క్రైస్తవులను ఆయన పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఉయ్యూరులోని డొంక రోడ్డులో గల క్రైస్తవ శ్మశానవాటికలను ఒకటో వార్డు కౌన్సిలర్ వైసీపీ నాయకులు గుంజా సుధాకర్ అండతో ఆక్రమించడం దుర్మార్గమని ఈ ఆక్రమణ తొలగించాలని అటు మున్సిపల్ శాఖ ఇటు రెవెన్యూ శాఖ అధికారులను కోరినా స్పందించకపోవడంతో క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని నాని, నిస్సి ఛానల్ డైరెక్టర్ ఇందుపల్లి శేఖర్, హోప్ హాస్పటల్ అధినేత డాక్టర్ జాన్ డేవిడ్, చంటిబాబు పాల్గొన్నారు.

బిసిల అభ్యున్నతికి టిడిపి కృషి : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఇటీవల చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ ఉమ్మడిగా రిలీజ్ చేసిన బీసీ డిక్లరేషన్పై మచిలీపట్నం నియోజకవర్గ బీసీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఇద్దరి చిత్ర పటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బీసీలు కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చామని, బీసీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్ల రూపాయలకు వచ్చి చేస్తామని తెలియజేశారు .స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మళ్లీ 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు, మచిలీపట్నం జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ, నియోజకవర్గ బీసీ అధ్యక్షులు గోకుల్ శివ పాల్గొన్నారు.

యువకుడికి జైలు శిక్ష

ప్రజాశక్తి-పెడన: మండల పరిధిలోని నందిగామకు చెందిన యువకుడిని పోలీసులు సబ్ జైలుకు శనివారం తరలించారు. ఈ బాలుడి పై సెక్షన్ 376, 306, 312 సెక్షన్లతో పాటు పోక్సు చట్టం క్రింద కేసులు నమోదయ్యాయి. మండల పరిధిలోని నందిగామలో ఓ బాలికను యువకుడు గత కొంతకాలంగా ప్రేమ పేరుతో శారీరకంగా లోబర్చుకున్నాడు. దీంతో ఆ బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం యువకుడికి చెప్పడంతో మండల పరిధిలోని నడుపూరులో ఉన్న ఓ మెడికల్ షాప్ నుంచి మందులు కొనుగోలు చేసి తీసుకెళ్లాడు. బాలిక ఆ మందులు వేసుకోవడంతో మరుసటి రోజు నుంచి తీవ్ర అస్వస్థతకు గురైంది. గత నాలుగు రోజులుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. వైద్య పరీక్షల నిమిత్తం మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ నుంచి రాత్రి ఏడు గంటల సమయంలో నిందితుడిని స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. దీంతో యువకుడిని మచిలీపట్నంలోని సబ్ జైలుకు తరలించారు.

వైసిపి హయాంలోనే సొంతింటి కల సాకారం

అవనిగడ్డ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ: పేదల సొంతింటి కలను సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చారని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ఆయన ఇంటి పట్టాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీతో పాటు గృహ నిర్మాణాలు చేయించి ఇస్తున్నారని చెప్పారు. అవనిగడ్డ మండలంలో మొత్తం 27.89 ఎకరాలు సేకరించగా వీటి కోసం రూ.7.84 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. మొత్తం 1505 మందికి ఇళ్లస్థలాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ నియోజకవర్గంలో ఇంత పెద్ద మొత్తంలో ఇళ్ళ స్థలాల పంపిణీ జరగలేదన్నారు. పేదలకు ఇళ్ళ స్థలాలు పంచి, ఇళ్ళు కట్టించి ఇస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక అడ్డుపడుతున్నారని విమర్శించారు. పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా జగన్మోహన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, యువనేత సింహాద్రి వికాస్, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

మోపిదేవి ఆలయంలో రాజా

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఆలయ పండితులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జక్కంపూడి రాజాను ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.

గ్రామ పంచాయతి కార్యాలయం - ఐనపూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. Nil/2024 — తేది:09/3/2024

కృష్ణా జిల్లా, పమిడిముక్కల మండలం ఐనపూరు గ్రామపంచాయతి పరిధిలో 2023-24 సం॥మునకు ఈ దిగువ తెల్పిన పనులు నర్వహణకు గాను ది.12-3-2024న ఉదయం గం. 10-00 లకు పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరిచబడి అదే రోజు హాజరైన టెండరుదారుల సమక్షంలో గం. 12-00లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వరుస సంఖ్య	పని వివరము	కాలము	ధరావత్తు రు
1.	PWS ట్యాంకు ఆపరేటరు పని చేయుటకు ఒక వ్యక్తి సేవలు	ది. 1-04-2024 To 31-03-2025	గ్రూపు టెండర్లుకు రు 5000/-లు (or)
2.	స్వీపరు పనికి ఒక వ్యక్తి సేవలు	-డిటో-	వ్యక్తిగత టెండర్లుకు రు 1000/-లు, (or)
3.	వీధి దీపాలు రిపేర్లకు ఒక వ్యక్తి సేవలు	-డిటో-	హామీ పత్రం

గమనిక:- ఎలక్ట్రీషియన్ మోటారు ఆపరేటరు టెండర్లు అనుభవం వున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు గ్రామపంచాయతీ ఆమోదం లోబడి టెండర్లు ఆమోదించబడును.

స॥/ శ్రీ KBVNM స్వామి
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, ఐనపూరు

గ్రామపంచాయతీ కార్యాలయం, చిల్లకల్లు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 05/2023-24 — తేది : 2-3-2024

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామపంచాయతీ పరిధిలో 2024-25 సం॥నకు అనగా ది. 01-04-2024 నుండి ది.31-03-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను ది. 13-3-2024 ఉదయం 12-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 2-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ పనులకు గాను 30 మంది వ్యక్తుల సేవలు (డ్రైన్, స్వీపర్లు, ట్రాక్టర్, క్లీనర్లు మరియు వ్యాన్ డ్రైవర్లు), మంచినీటి సరఫరా నిర్వహణ పనులకు గాను 3 వ్యక్తుల సేవలు మరియు వీధి దీపముల నిర్వహణకు వ్యక్తి సేవలు 1 మొత్తం రోజు 1 కి 34 మంది వ్యక్తుల సేవలు	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	రూ.10,000/-

నోట్ : ఇతర వివరములు షరతులకు ఈ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొన గలరు.

స॥ యన్.వి.నరసింహారావు,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, చిల్లకల్లు

గ్రామ పంచాయతి కార్యాలయం - కూడేరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. Nil/2024 — తేది: 09/3/2024

కృష్ణా జిల్లా, పమిడిముక్కల మండలం, కూడేరు గ్రామపంచాయతి పరిధిలో 2024-25 సం॥మునకు ఈ దిగువ తెల్పిన పనులు నర్వహణకు గాను ది. 12-3-2024న ఉదయం గం. 11-00 లకు పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరిచబడి అదే రోజు హాజరైన టెండరుదారుల సమక్షంలో మధ్యాహ్నం గం.2-00లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వరుస సంఖ్య	పని వివరము	కాలము	ధరావత్తు రు
1.	PWS ట్యాంకు ఆపరేటరు పని చేయుటకు ఒక వ్యక్తి సేవలు	ది. 1-04-2024 To 31-03-2025	గ్రూపు టెండర్లుకు రు 5000/-లు (or)
2.	స్వీపరు పనికి ఒక వ్యక్తి సేవలు	-డిటో-	వ్యక్తిగత టెండర్లుకు రు 1000/-లు, (or)
3.	వీధి దీపాలు రిపేర్లకు ఒక వ్యక్తి సేవలు	-డిటో-	హామీ పత్రం

గమనిక:- ఎలక్ట్రీషియన్ మోటారు ఆపరేటరు టెండర్లు అనుభవం వున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు గ్రామపంచాయతీ ఆమోదం లోబడి టెండర్లు ఆమోదించబడును.

స॥/ శ్రీ KBVNM స్వామి
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, కూడేరు

గ్రామపంచాయతీ కార్యాలయం, ముక్త్యేశ్వరపురం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 02/2023-24 — తేది : 2-3-2024

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, ముక్త్యేశ్వరపురం గ్రామపంచాయతీ పరిధిలో 2024-25 సం॥నకు అనగా ది. 01-04-2024 నుండి ది.31-03-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను ది. 13-3-2024 ఉదయం 12-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ పనులకు గాను 12 మంది వ్యక్తుల సేవలు (డ్రైన్, స్వీపర్లు, ట్రాక్టర్, క్లీనర్లు మరియు ఆటో డ్రైవరు), మంచినీటి సరఫరా నిర్వహణ పనులకు గాను 1 వ్యక్తి సేవలు మరియు వీధి దీపముల నిర్వహణకు వ్యక్తి సేవలు 1 మొత్తం రోజు 1 కి 14 మంది వ్యక్తుల సేవలు	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	రూ.5,000/-

నోట్ : ఇతర వివరములు షరతులకు ఈ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొన గలరు.

స॥ షేక్ హెస్మతూన్
సర్పంచ్,
గ్రామపంచాయతీ, ముక్త్యేశ్వరపురం

స॥ యన్.వి.నరసింహారావు,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ముక్త్యేశ్వరపురం

మహిళల ఆత్మీయ సమావేశం

మాట్లాడుతున్న ఆసిఫ్

ప్రజాశక్తి - భవానీపురం :మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన సిఎం జగనన్న వెంటే మహిళా లోకమంతా ఉందని, రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో మహిళలంతా గెలిపించడం ఖాయమని పలువురు మహిళలు చెప్పారు. శనివారం 44వ డివిజన్ మహిళల ఆత్మీయ సమావేశం లేబర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో స్థానిక 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు ఆధ్వర్యంలో దాదాపు 1000 మంది మహిళలు పాల్గొన్నారు. వైసీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త షేక్ ఆసిఫ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడారు. అనంతరం ఆసిఫ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపికి అఖండ విజయాన్ని అందించాలని మహిళా లోకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి పాలకమండలి సభ్యురాలు అమలాపురం రామలక్ష్మి, వైసిపి జిల్లా సభ్యురాలు వీరజాల లీలమధు, పార్టీ నాయకులు రెడ్డిపల్లి రాజు, సచివాలయం కన్వీనర్లు వల్ల రవికుమార్, శర్మ మాస్టర్, ఏజీయల్ నారాయణ, సర్వసిద్ధి సాయి, అంకాన నాగరాజు, నరవరశెట్టి అంజి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా ఉంటా: చిన్ని

సమావేశానికి హాజరైన చిన్ని, తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ నాయకు లందరూ కలిసి కట్టుగా పనిచేసి నియోజక వర్గంలో టిడిపి, జనసేన కూటమికి బ్రహ్మాం డమైన మెజార్టీ తీసుకువచ్చే బాధ్యత అందరూ తీసు కోవాలని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) చెప్పారు. శనివారం విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా అధ్యక్షతన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశినేని శివనాథ్ మాట్లాడుతూ టిడిపి ఎప్పుడు మైనార్టీలకు అండగా వుంటుందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో 15 కోట్లతో షాజహూర్ ముసాఫిర్ ఖానా నిర్మాణం, కోట్ల రూపాయలతో 98 సెంట్ల స్థలంలో ఉర్దూ కాలేజీ నిర్మాణం టిడిపి చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్, షేక్‌కరీముల్లా, మహ్మద్ రజావుల్లా నాయకులు పాల్గొన్నారు..

మహిళా సాధికారతే కుటుంబానికి రక్ష

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళలు సాధికారత సాధించినప్పుడే ఆ కుటుంబానికి అన్నివిధాలుగా రక్షణగా ఉంటుందని సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం గుణదలలోని ఎస్ఎస్సి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పట్టణ, గ్రామీణ మహిళల, కిశోర బాలికల సమగ్ర సాధికారత" సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గిం చారు. ఈ సంద ర్భంగా డైరెక్టర్ ఫాదర్ సునీల్ రాజు మాట్లా డుతూ ఆకా శమే హద్దుగా సగభాగం ఉన్న మహిళలు అన్ని రంగా లలో దూసుకు పోతు న్నా రని తెలిపారు. ఎక్కడో పుట్టిన భారతరత్న 'మదర్ థెరిస్సా' భారతదేశానికి ఆమె అందించిన సేవలు స్ఫూర్తిదాయక మన్నారు. అనంతరం ఎస్-ఎస్ సి డైరెక్టర్ ఫాదర్ సునీల్ రాజు, అసిస్టెంట్ డైరెక్టర్ ఫాదర్ వినోద్ తదితరులు అమలోద్భవి మహిళా సంఘానికి 9 లక్షల రూపాయల చెక్‌ను అందచేశారు అంతకుముందు గుణదల, ఏలూరు రోడ్డులో మహిళా సంఘాలు మహిళా సాధికారతపై ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ డైరెక్టర్ ఫాదర్ జోజితంబి, ఫాదర్ వినోద్, సిస్టర్ గ్రేసి, పసల బాలస్వామి, ఎస్ఎస్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చెక్కును అందజేస్తున్న సునీల్ రాజు

రాధానగర్, శాంతినగర్‌లో సిపిఎం పాదయాత్ర

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : సిపిఎం ఆధ్వర్యంలో రాధానగర్ వెంబే కాలనీ శాంతినగర్‌లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ విజయవాడ నగరంలో అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సిపిఎంకు ఓటు వేసి గెలిపించాలని కమ్యూనిస్టులు అసెంబ్లీకి వెళితే విజయవాడ నగరం అభివృద్ధి చెందుతుందని సింగ్‌నగర్ నుండి కండ్రిక వరకు కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేసి ప్రజలకు అవసరమైన మంచినీటి సౌకర్యం ఇళ్ల పట్టాల కోసం పోరాటం ఈ విధంగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు అండగా ఉన్నామని టిడిపి, వైసిపి, జనసేనలు స్వార్థ రాజకీయాల కోసమే ప్రజల చుట్టూ తిరుగుతున్నారని మోడీతో జతకడుతున్న టిడిపి జనసేన ఓడించాలని పిలుపునిచ్చారు. దోమలపై అధికారులు చర్యలు తీసుకోవాలని దోమలు సాయంత్రం అయితే ఇంట్లోకి వస్తున్నాయని దోమల మందు పిచికారీ చేయాలని డ్రైనేజీలు విపరీతంగా నిండిపోయి ఎక్కడ మురికి నీరు అక్కడే ఉండటంతో దోమలు ఈగలు ఎక్కువై పోయాయని అన్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవాలని అన్నారు. సమస్యలను ఆరాతీస్తూ సాగే పాదయాత్రకు ప్రజల నుండి స్పందన వస్తుందని కమ్యూనిస్టులకు ప్రజల మద్దతు లభిస్తోందని అన్నారు. ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇస్తున్నారని అవి కూడా కొందరికి మాత్రం ఇస్తున్నట్లు ప్రజలు చెప్పున్నారన్నారు.

దోమలకు నిలయంగా ఉన్న ప్రాంతాలను పరిశీలిస్తున్న బాబూరావు

డిస్నీల్యాండ్‌లో ఇళ్ల స్థలాలివ్వాలని అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న ప్రభుత్వం వారు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. 57 ఎకరాల్లో డిస్నీలాండ్ ఉంటే కబేళాలకు ఇవ్వటం దారుణమన్నారు. ప్రభుత్వాలు ప్రజల కోసం వాళ్ళ అవసరాల కోసం పని చేయలే కానీ కమిషనర్ కోసం కాదని టిడిపి జనసేన బిజెపిమోడీ ప్రభుత్వంతో కలిసి పని చేయటం దురదష్టకరమని అన్నారు. మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించకపోతే రాబోవు కాలంలో ధరలు విపరీతంగా పెరిగిపోతాయని గ్యాస్ పెట్రోలు ఇంటి పనులు అనేక రకాలుగా దేశం రాష్ట్ర నష్టపోతుందని తెలిపారు. కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటారని అమూల్యమైన ఓటుతో మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ నగర కార్యదర్శి బి.రమణరావు సెంట్రల్ సిటీ నగర అధ్యక్షులు కె.దుర్గారావు సిపిఎం నాయకులు రాంబాబు వాంబే కాలనీ డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎస్‌కె పేరు రాంబాబు నజీముద్దీన్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని డివిఆర్ నగర్‌లో గల సుందరయ్య భవన్‌లో శనివారం సిఐటియు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మండల ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎ.కమల హాజరయ్యారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ మహిళా దినోత్సవం అంటే మార్చ్ 8న మహిళలను శాలువాలతో సన్మానించేది కాదని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది అమెరికాలో మొట్ట మొదటిసారిగా మహిళలు హక్కులు, చట్టాల కోసం పోరాటం చేశారని ఆ పోరాటంలో తమ హక్కులను సాధించుకున్నారని అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. మహిళా దినోత్సవం మార్చి 8వ తేదీ కాకుండా మార్చ్ 1వ తారీకు నుండి 15వ తారీకు వరకు అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు సోమోజు నాగమణి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జె.సుధానంద్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి.పల్లవి, యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎ.నరసింహారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, కెవిపిఎస్ నాయకులు జె.వెంకటరావు, డి.శారద తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమల

ఇళ్ల స్థలాలపై హక్కు కల్పించింది వైసిపినే : ఎంపి కేశినేని

ప్రజాశక్తి - తిరువూరు, గంపలగూడెం

అర్హులైన ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇచ్చి గృహాల నిర్మాణానికి రుణం మంజూరు చేయడమే కాకుండా ఆ స్థలానికి రిజిస్ట్రేషన్ చేయించి సర్వ హక్కులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్(నాని) కొనియాడారు. తిరువూరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 901, తిరువూరు నగర పంచాయతీ పరిధిలో 802 మందికి ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఆయన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి విజయ ఢంకా మోగిస్తుందని అన్నారు. అనంతరం చేయూత పథకానికి సంబంధించి 1,643 మందికి రూ.18,750 చొప్పున రూ.3,08,06,250 చెక్కును లబ్ధిదారులకు ఆయన అందజేశారు. అంతకుముందు ఆయన చిట్యాల చౌటపల్లి గ్రామాల్లో నిర్మించిన సచి వాలయాలను, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నల్లగట్ల స్వామిదాసు, ఎఎంసి చైర్‌పర్సన్ శీలం నాగ నర్సిరెడ్డి, ఎంపిపి గద్దల భారతీ, నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, జడ్‌పిటిసి యరమల రామ చంద్రా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు, నగర పంచాయతీ కమిషనర్ లోవరాజు, వ్యవసాయ అధికారిని పద్మ ఎంపిటిసిలు సర్పంచులు సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు. గంపలగూడెం మండలంలో శనివారం పలు అభివద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చారు. స్థానిక ఐకెపి కార్యాలయం ఎదుట 1844 మంది మహిళలకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు, 4571 మంది లబ్ధిదారుల కు వైయస్సార్ చేయూతలో భాగంగా 8 కోట్ల 57 లక్షల రూపాయలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా, ఎంపీడీవో పీవీఎస్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. మండలంలోని మేడూరులో రైతు భరోసా, సచివాలయం ప్రారంభించగా, అమ్మిరెడ్డిగూడెంలో రైతు భరోసా సచివాలయం వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్లను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి కేశినేని నాని (తిరువూరు, గంపలగూడెం)

దర్శనానికి వచ్చిన వసుంధర

దుర్గమ్మను దర్శించుకున్న బాలకృష్ణ సతీమణి వసుంధర

ప్రజాశక్తి - వన్‌టౌన్ : హిందూపురం ఎంఎల్ఎ, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి శనివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆమెకు టిడిపి నాయకులు కాండ్రేగుల రవీంద్ర, కాండ్రేగుల జగదీశ్వరి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల అప్పారావు, దంగేటి శివరాం ప్రసాద్, బోకం సత్తిబాబు, పాయల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

దర్గాకు విరాళం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం హజరత్ సయ్యద్ బుర్హానుద్దీన్ అలీషా ఖాద్రీ దర్గా జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్, నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ రూ.10 వేలు విరాళమిచ్చారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులకు అందజేశారు. జనసేన 54 డివిజన్ నాయకుల చేతుల మీదగా సయ్యద్ అలీకి మొబీనా, గంగాధర నసీమా సల్మా చేతుల మీద ఇచ్చారు.

ఆందోళన చేస్తున్న సత్యబాబు, తదితరులు

ఆటో కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ సబ్‌జైల్లో మృతిచెందిన ఆటో కార్మికుడు గంగాధర్ తిలక్ కుటుంబానికి న్యాయం చేయాలని, రూ.25 లక్షలు చెల్లించాలని సిఐటియు పశ్చిమ నగర్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ బొమ్మ సెంటర్లో నిర్వహించిన నిరసనలో పశ్చిమ నగర అధ్యక్షులు జి.వెంకటరావు, నగర ఉపాధ్యక్షులు 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఆటో వర్కర్ యూనియన్ సీనియర్ నాయకులు జి.శ్రీనివాస్, ఎస్కే చోటే, మున్సిపల్ వర్కర్ నాయకులు, వి.సాంబులు, హాకర్స్ యూనియన్, కె.లక్షణ పాల్గొన్నారు.

రాకేష్ స్కూల్ వ్యవస్థాపకుడు నూకరాజు మృతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాకేష్ స్కూల్ వ్యవస్థా పకుడు గర్రె నూకరాజు శుక్రవారం మృతి చెందా రు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు రాకేష్ స్కూల్ అధిపతి డాక్టర్ ఎన్‌వి. రావు ప్రగాఢ సంతా పం తెలిపారు. గర్రె నూక రాజు, రాకేష్ విద్యా సంస్థలకు వ్యవస్థాపక ఉపాధ్యక్షులుగా ఉన్నారు. వారు నిరంతర విద్యార్థి అని రిటైర్డ్ అయిన తర్వాత కూడా న్యాయవాది కోర్సుల డిగ్రీని, పోస్ట్ గ్రాడ్యు యేషన్‌ను చేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు విషయం తెలుసుకుని కుటుంబానికి సానుభూతి తెలిపారు.

13న ఎల్ఐసి మెగా బిజినెస్ డే

ఐసిఇయు ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎల్ఐసిలో నూతన వ్యాపార అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా 'మై ఎల్ఐసి, మై ఫ్రెండ్' అనే నినాదంతో ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ఈ నెల 13వ తేదీన మెగా బిజినెస్ డేను పాటించాలని దేశవ్యాప్తంగా పిలుపునివ్వడం జరిగిందని ఐసిఇయు ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఏజెంట్ మిత్రులకు ఫోన్స్ చేసి నూతన వ్యాపారాన్ని సేకరించేలా ప్రోత్సహించడం, ఏజెంట్లతో మీటింగ్స్ నిర్వహించడం, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను నూతన పాలసీలు తీసుకునేలా సంప్రదించడం, గోడపత్రిక ఆవిష్కరణ, కరపత్రాల పంపిణీ వంటి ప్రచార కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎల్ఐసి ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ధనవృద్ధి, జీవన్ ఉత్సవ్, జీవన్ కిరణ్, అమృత్ బాల్, ఇండెక్స్ ప్లస్ వంటి నూతన పథకాల గురించి ప్రజానీకంలో విస్తతంగా ప్రచారం చేపట్టడం

మాట్లాడుతున్న కిషోర్‌కుమార్

జరుగుతోందని, ప్రజల పొదుపును సురక్షితమైన నమ్మకమైన ప్రభుత్వరంగ ఎల్ఐసి పథకాలలో పెట్టుబడిగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తామని అన్నారు. సౌత్ సెంట్రల్ జోన్లో ఒక్క రోజులోనే లక్ష పాలసీలు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని, మచిలీపట్నం డివిజన్‌లో ఐదు వేల పాలసీలను ఒక్క రోజులోనే సేకరించడానికి జరుగుతున్న ఈ ప్రయత్నానికి పాలసీదారులు, ఏజెంట్ మిత్రులు, ప్రజానీకం సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.సుధాకర్, టి.చంద్రపాల్, ఎల్.రాజశేఖర్, బి.శ్రీనివాస్, ఎస్.వి.రత్నారావు, ఎ.శ్రీనివాసరావు, బి.హెచ్.మాధుర్, వై.స్వామినాథ్, పి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు రైతు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ వారిని కష్టకాలాల్లో ఆదుకుని అండగా ఉంటున్నాయని ముదునూరు పీ ఏసీఎస్ ఛైర్మ న్ పాలడుగు సత్యనారాయణ అన్నారు. ముదునూరు పీఏసీఎస్ సభ్యుడు కనుమూరి వెంకటగాంధీకిషోర్ ఇటీవల మరణించగా అతని కుటుంబానికి సంఘం నిధుల నుంచి రూ.10 వేల ఆర్థిక సాయం శనివారం అందజేశారు. సంఘ సీ ఈఓ తుమ్మల శ్రీనివాసరావు, చింతా జితేంద్ర, నక్కా కేశవులు, కనుమూరి పాపారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం: విద్యుత్ లైన్ల మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో ఈ నెల 10న ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిసిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గన్నవరం మొత్తం ఏరియా, మర్లపాలెం, చిన్న అవుటపల్లి, దావాజీగూడెం, అల్లాపురం, రాజీవ్ కాలనీ, ఎల్ టి బి ఎల్ కాలనీ, దుర్గాపురం, ఎయిర్‌పోర్ట్ సిటీ, బీబీ గూడెం, గొల్లనపల్లి, గోపవరపుగూడెం స్టేట్ స్కూల్, చిక్కవరం ఇండస్ట్రీస్ ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-గన్నవరం: స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవం ఘనంగా జరిగింది. సంఘ అధ్యక్షులు డాక్టర్ చిప్పాడ చంద్ర శేఖరరావు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మానవ శరీరంలో కిడ్నీలకు ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కిడ్నీ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కామల సుబ్బారావు, దేవరపల్లి విక్టర్‌బాబు, డా.లోయ సురేంద్ర, చిన్నారావు, ధనియాలు నాగరాజు, రిటైర్డ్ ఎంఆర్ఓ చిమట లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: పేదల గురించి ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో మండలంలోని 1,506 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టా హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇంటి స్థలంపై హక్కు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని తెలిపారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ, జనసేన ఎన్ని పార్టీలు కలిసినా వైసీపీ విజయం ఖాయమని జోస్యం పలికారు. ఈ కార్యక్రమంలో కృష్ణా గుంటూరు జిల్లాల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

రైతు విభాగం అధ్యక్షులు కడవకొల్లు నరసింహారావు, లక్ష్మీపురం, వక్కలగడ్డ సర్పంచులు కొల్లూరి వెంకటేశ్వరరావు, వల్లూరి ఉమా, వైసీపీ మండల అధ్యక్షుడు శీలం వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-ఉంగుటూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎపి ఎన్‌జిసి రాష్ట్ర పర్యవేక్షణ కోఆర్డినేటర్ జి.ప్రభావతి అన్నారు. శనివారం మండలంలోని పెద్దఅవుటపల్లి సెయింట్ జార్జ్ ఆర్‌సిఎం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌ను తమ బృందంతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించుకోవడం ఎలా అనేది విద్యార్థి దశ నుంచి అలవర్చుకోవాలన్నారు. మొక్కలు నాటడం, పరిసరాలలో పచ్చటి వాతావరణం నెలకొల్పడం తమ వంతు బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ కె అన్నపూర్ణ, ఉంగుటూరు ఇంచార్జీ ఎంఇఓ

రవికుమార్, ఎంఇఓ 2 జి. సాంబశివరావు, పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రతిమ శ్యామల పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య పోటీలు

ప్రజాశక్తి-గుడివాడ: మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీఅరుణాచలేశ్వర నాట్యనిలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా 25 మంది బాలబాలికలు కూచిపూడి నృత్య పదర్శన చేశారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్రహ్మకుమారి, రాజయోగ మెడిటేషన్ ఉపాధ్యాయురాలు శైలజ, న్యాయవాది వై.విజయభాస్కర్ బహుమతులు అందజేశారు.

నేడు కృష్ణా జానపద సమ్మేళనం

ప్రజాశక్తి-గుడివాడ: సత్యనారాయణపురంలోని ఉపద్రష్ట సత్రంలో ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సంస్కృత భారతి ఆధ్వర్యంలో కృష్ణా జనపద సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంస్కృత భారతి శాఖ అధ్యక్షులు ఉప్రద్రష్ట రామస్వామిశాస్త్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు సంస్కృతంలో నేర్చుకున్న గీతాలు, గేయాలు, రచనలు ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బాలకేంద్ర ప్రముఖులు ఉపద్రష్ట అరుణశ్రీ, నారాయణం శ్రీనివాసమూర్తి పాల్గొంటారన్నారు.

నేడు టిడ్కో గృహాల పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు గుడివాడలో 8,912 మందికి టిడ్కో ఇళ్లు నిర్మించి అందులో 3,312 మందికి పూర్తిస్థాయిలో కేటాయించడం జరిగిందని, నేడు వైసిపి లబ్ధిదారులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న తీరును ప్రజలకు తెలియజేసేందుకు ఈ నెల 10వ తేదీ ఆదివారం టిడ్కో గృహాల వద్ద టిడిపి, జనసేన నాయకులు లబ్ధిదారులతో కలిసి పర్యటించడం జరుగుతుందని మాజీ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం టిడిపి ప్రజావేదిక కార్యాలయంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబుతో కలిసి యలవర్తి విలేకర్లతో మాట్లాడుతూ 75 శాతం ఇళ్ల వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ వల్ల నిలిపివేసి వాటిని ఇటీవలే 25 శాతం పూర్తిచేసి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఇల్లు కేటాయింపులో వైసిపి నేతలు కొంతమంది లబ్ధిదారుల ప్లాట్లు మార్చడం, కొంత మందికి సివిల్ స్కోర్ లేదని, మరి కొంతమంది వయసు పెరిగిందని తదితర కారణాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు తాము పర్యటిస్తున్నట్లు చెప్పారు.

మాట్లాడుతున్న టిడిపి, జనసేన నాయకులు

ఇంటర్నెట్ పరికరాలు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: మచిలీపట్నం మండలం హుస్సేన్‌పాలెంకు చెందిన వికలాంగుడు పాండుకు ఇంటర్నెట్ సెంటర్ నడుపుకునేందుకు కావలసిన కంప్యూటర్ పరికరాలను మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, రాష్ట్ర ఐటీ టీం ప్రతినిధి మిరియాల శ్రీనివాసరావు శనివారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని, వికలాంగుడు పాండుకు 20 వేల రూపాయలు విలువైన కంప్యూటర్ పరికరాలు అందజేసి ఉపాధి అవకాశం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, యూత్ అధ్యక్షులు రెడ్డిప్రసాద్, ఉడుముల బుజ్జి, తిరుమలశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

రాము పర్యటన

ప్రజాశక్తి-గుడివాడ: పట్టణంలోని 1, 36వ వార్డులోని నాగవరపాడులో శనివారం బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలను టిడిపి ఇన్‌ఛార్జి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లు ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళలకు సత్కారం

ప్రజాశక్తి-గుడివాడ: పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అన్నే పుష్ప లీలావతి, నరసింహారావు ఏరియా ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బందిని ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిరాదేవి ఘనంగా సత్కరించారు. బేతవోలులోని శాంతి వృద్ధుల ఆశ్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం, విశ్వకర్మ మహిళ సంక్షేమ సంఘం అధ్వర్యంలో కవయిత్రి, సాహితీవేత్త, యోగాగురువు పులవర్తి వెంకటసూర్యకుమారిని ఘనంగా సత్కరించి వృద్ధులకు చీరలు, నిత్యావసర వస్తువులు, పౌష్టికాహారం అందచేశారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కోడూరు: అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు, అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకటకృష్ణ కోరారు. శుక్రవారం రాత్రి కోడూరు మండల పరిధిలోని యర్రారెడ్డిపాలెం గ్రామానికి చెందిన కోట నాగ శ్రీనివాసరావుకు చెందిన హోటల్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమై కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మిగిలారు. ఘటన వివరాలు తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు వెంకటకృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రముఖ వ్యాపారస్తులు కోట వెంకటేశ్వరరావు రూ.5 వేలు, జనసేన పార్టీ అధ్యక్షుడు బండ్రెడ్డి రామకష్ణ అందించిన రూ.10 వేలు బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, మర్రి గంగయ్య, కోట రాంబాబు, కొండవీటి సునీత, దుద్దు మురళి, తోట దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఏలూరు ప॥గో॥జిల్లా 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. No. 366/2023

Between:
తాండు మహాలక్ష్మి, వగైరా -పిటీషనర్లు
Vs
గూడపాటి సన్నిబాబు, వగైరా -రెస్పాండెంట్లు

R-1: గూడపాటి సన్నిబాబు, S/o. మధుబాబు, అవనిగడ్డ.
R-2: రాజ్‌మంచార్ నీలా, S/o. సామ్యూల్, పెనమలూరు.

పై నెంబరు గ్రంథములో మీరు ది. **29-4-2024**న స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోని యెడల పై గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

(By Order)
E.THUKARAM
Adcvocate, Eluru

In the Court of the Addl. Senior Civil Judge, Eluru
E.P. No. 81/2018 in **O.S. No. 61/1988**

Between:
G.Narasimha Rao ***...D.Hr/ Plaintiff***
AND
M.Savithramma (died) & 3 Others ***...J.Dr□s/ Respondents***

JDr-3: Srikakolam Rangamma, W/o. not known, and elder daughter of Majeti Savithramma - J.Dr., R/o. Vijayawada, Krishna District.

పై నెంబరు E.P. లో 3వ J.Dr. అయిన మీపై E.P. దాఖలు చేసినప్పటి నుండి మీరు నోటీసు ఎన్ని పర్యాయములు మీకు పంపించినను మీరు తీసుకొనకని కారణముగా శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా 3వ J.Dr అయిన మీకు నోటీసు అమలు నిమిత్తము **28-03-2024వ తేదీ వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 ని॥ల** లగాయితు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

B.V.KRISHNA REDDY
Advocate, Eluru
Cell: 9848689999

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.121/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Gurindapalli Jayaraju, And Others
.... Respondents/Opponents.

To,
Respondents/Opponents No.
1) Gurindapalli Jayaraju,(age 47y), S/o Bakkaiah, Occ: Bussiness, D.No:54-17-17,Near Govt' I.T.I Collage, Varalakshmi Nagar, Vijayawada (Urban), Krishna (Dis).520008.
3)Vinnakota Durga prasad Rao,(age 44y), S/o Bakkaiah, Occ: Junior Assistant,D.No:20-1020,Vaddera Street,Near Hosanna Mandir, Yanamalakuduru,Vijayawada, Krishna (Dist).520007.
6) Nalladi Mariadas(age 60y), S/o Anjaneyulu, Occ:S.G.T, D.No:51-1-19, E.S.I.Road,Opp:Post Office,Gunadala, Vijayawada (Urban), Krishna (Dis).520004.
7) Kondapalli Naga Venkata Aliya (age 36y),W/o Srikanth, Occ: Business, D.No:41-8-25, Mantada vari Street,Near Ramalayam, Krishnalanka, Vijayawada (Urban), Krishna (Dist).520013

పై నెంబర్ పిటిషన్ నందు 1,3,6 మరియు 7 వ రెస్పాండెంట్లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వెలది వెంకట గోపాల కృష్ణమూర్తి** S/o: (లేటు) **తిరుపతి వెంకట కోటేశ్వర రావు, వయస్సు** :69సం॥లు, **నివాసం** : ఇ.నెం. 15-5/307, అయ్యదేవర టవర్స్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు, నందిగామ పట్టణం, నందిగామ మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

<u>**షెడ్యూలు ఆస్తి**</u> : ఆంధ్రప్రదేశ్, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రి.డి. నందిగామ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, చందర్లపాడు మండలం, వెలది కొత్తపాలెం పంచాయితీ ఏరియాలోని వెలది గ్రామము తాలూకు ఆర్.యస్.నెం.81/1రు య13-73 శెంట్లు మింజుమలే 1452 చ॥గ॥(లేక)య.0-30 శెంట్లు స్థలము, **డాక్యుమెంట్ నెం. 8102/2023** ఇందులో గల డోర్ నెం. 3-87రు, అసెస్మెంటు నెం.537రు గల ఆర్‌సిసి డాబా ఇంటికి హద్దులు : **తూర్పు:** రాజవీధి /ఆర్ & బి రోడ్డు, **దక్షిణము** : రాకపోకల దారి (గొల్లపల్లి రామకోటి, పసుపులేటి రామయ్య, పసుపులేటి పెద సుబ్బయ్య, అన్నప్రగడ స్వామిశరణ్ అనే రాధా స్వామి గార్ల ఆస్తికి మరియు షెడ్యూలు ఆస్తికి మధ్యన గల దారి), **పడమర:** వెలది వెంకట సుబ్బారావు వగైరాల ఆస్థి, **ఉత్తరం** : యరగొర్ల శ్రీనివాసరావు మరియు నున్నా కోటేశ్వరరావు గార్ల ఆస్థి.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మహారాజశ్రీ ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు మరియు 4వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు విజయవాడ
ఎఫ్.సి.ఓ.పి.నెం.1582/2021

బిట్వీన్:
సామంతపూడి పవన్‌కుమార్ .... పిటీషనర్
మరియు
సామంతపూడి అనూష @ మార్గశిరి అనూష ... రెస్పాండెంట్

సామంతపూడి అనూష @ మార్గశిరి అనూష, భర్త. పవన్ కుమార్, తండ్రి. మార్గశిరి గోపి, అడ్రస్: డోర్ నెం. 43-106/1-58, ఎఫ్.ఎఫ్.-2, గణపతి టవర్స్, తోటవారి వీధి, ఆంధ్రప్రభ కాలనీ, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ.

పై నెంబరు గల పిటీషన్‌లో పిటీషనర్ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు గతంలో నోటీసులు జారీ చేసిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా... పిటీషనర్ మీపైన దాంపత్య హక్కుల పునరుద్ధరణ (రెస్టిట్యూషన్ ఆఫ్ కాంజుగల్ రైట్స్) పరిహారం నిమిత్తం పై పిటీషన్ వేసి ఉన్నందున సదరు పిటీషన్‌కు సమాధానం చెప్పుటకు ది.02-04-2024వ తేదీ ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టులో హాజరగుటకు మరియు మీ ప్రత్యుత్తరం దాఖలు చేయుటకు ఆదేశించడమైనది. పై తెలుపబడిన గడువు అనగా ది.02-04-2024 తేదీన మీరు గైర్హాజరు అయిన యెడల మీ పరోక్షము నందు సదరు పిటీషన్‌ను విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 02-04-2024

దొడ్ల లక్ష్మణరావు, అడ్వకేట్ & నోటరి
టీచర్స్ కాలనీ, 2వ లైన్, ముత్యాలంపాడు, విజయవాడ-11. సెల్: 9440326897

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.112/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/D Respondents
Velagapudi Sirisha & Others
.... Respondents/Opponents.

To,
Respondents/Opponents No.
2) Tadepalli Venkateswarlu (age 56y) S/o Seethaiah,Occ:Asst.Audit Officer, D.No:34-3-26/1,Near Kasturibaipet, Pushpa Hotel Center,Kasturibaipet, Vijayawada (Urban),Krishna Dist-520010.
3)Chinnabathini Vardhana Rayalu, (age 53y) S/o Michael, Occ: Junior Assistant,D.No:46-4-136 Bethlehem Nagar,Opp: Saintanns home, Gunadala,Vijayawada (Urban) Macha varam, Krishna Dist-520004.
4) Vinnakota Suresh, (age 35y) S/o Satyanarayana, Occ: Bussiness, D.No: 21-10/3-48,Sri Nagar Colony, 2nd Lane Vijayawada (Urban) Krishna Dist-520011.

పై నెంబర్ పిటిషన్ నందు 2,3 మరియు 4 వ రెస్పాండెంట్లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

రంజాన్ దీక్షలకు ఏర్పాట్లు : జెసి సంపత్‌కుమార్

ప్రజాశక్తి-విజయవాడ : రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ ఆదేశించారు. ఈనెల 11న చంద్ర దర్శనం ఆధారంగా పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించేందుకు శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈసమావేశంలో మతపెద్దలతో పాటు రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మునిసిపల్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. సమావేశం సందర్భంగా మత పెద్దలు పలు సూచనలు చేశారు. సమావేశంలో విజయవాడ, నందిగామ ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్ర, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షంసున్నీసా బేగం, డీపీవో జయచంద్రగాంధీ, విఎంసి అడిషనల్ కమిషనర్ ఎ.మహేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీఎఫ్‌వో ఏవీ శంకరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జె.సి డాక్టర్ సంపత్‌కుమార్

పెన్షనర్లకు ఎపిఆర్‌పిఎ శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెన్షనర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపాల్‌గా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఎ.శాస్త్రి, మోడరేటర్‌గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తి రాజు వ్యవహరించారు. 'పెన్షన్ సంస్కరణలు - పర్యవసానాలు" అంశంపై రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.అజయకుమార్, "వర్తమాన రాజకీయాలు" అంశంపై సిఐటియు విజయవాడ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం.వి.సుధాకర్, "అసోసియేషన్ నిర్మాణం-భవిష్యత్ కర్తవ్యాలు"పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడారు. రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 50 మంది వరకు పెన్షనర్లు హాజరయ్యారు.

మాట్లాడుతున్న పి.అజయ్‌కుమార్

కనబడుట లేదు

మొర విజయలక్ష్మి, వయస్సు 50 సం॥లు అను పేరు కలిగిన పై ఫొటోలోని వ్యక్తి ది. 15-9-2023వ తేదీన ఉదయం 5-00 గం.ల నుండి కనిపించుట లేదు. ఈ విషయమై ఉయ్యూరు రూరల్ పోలీస్‌స్టేషన్ వారి ఎఫ్.ఐ.ఆర్. నెం.112/2023గా రిజిష్టర్ చేసియున్నాము. కావున ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల ఈ దిగువ మా సెల్ నెంబర్‌కు తెలియ చేయవలసినదిగా ప్రార్దించుచున్నాను.

ఇట్లు
మొర వెంకటేశ్వరరెడ్డి
మొర శివరామకృష్ణారెడ్డి
సెల్: **9394033555**

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **చామర్తి వేణు** S/o: **చామర్తి నాగేశ్వరరావు, వయస్సు** : 26సం॥లు, **నివాసం** : ఇ.నెం. 2-49, చొప్పకట్లపాలెం గ్రామం, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

<u>**షెడ్యూలు ఆస్తి**</u> : ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట సబ్॥డి. జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామపంచాయితీ లిమిట్సులో వుండబడిన తొర్రగుంటపాలెం గ్రామములోని ఆర్‌యస్ నెం.32, య.4.36 సెంట్లు మింజుమలే **డాక్యుమెంట్ నెం. 4353/2023**, ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.95 దాఖలా విస్తీర్ణము య.0.04 సెంట్ల 087 చ.లిం.లు లేక చ.గ. 198 చ॥గ॥ గల ఖాళీ నివేశన స్థలమును హద్దులు : **తూర్పు:** లిం. 55లు, ఇతరుల స్థలం, **దక్షిణము** : లిం. 75 లు షేక్ ఖాశీం గారి స్థలం గారి ప్లాట్ నెం. 96 దాఖలా స్థలం, **పడమర:** లిం. 54 లు రోడ్డు, **ఉత్తరం** : లిం. 75లు, కాంట్రగడ్డ నరసయ్య గారి స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.120/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Kondapalli Naga Venkata Aliya, And Others .... Respondents/Opponents.

To,
Respondents/Opponents No.
2) Vinnakota Durga Prasad Rao, (age 44y) S/o Ramanujayya,Occ: Junior Assistant,D.No:20-1020,Vaddera Street, Yanamalakuduru,Near Hosanna Mandir, Vijayawada-520007.
5)Gurindapalli Jayaraju,(age 47y) S/o Bakkaiah,Occ:Assistant Manager,D.No:54-17-17, Varalakshmi Nagar,Near Govt I.T.I College, Vijayawada(Urban) Krishna (Dist)-520008.

పై నెంబర్ పిటిషన్ నందు 2 వ మరియు 5 వ రెస్పాండెంట్లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.111/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Kondapalli Naga Venkata Aliya & Others
.... Respondents/Opponents.

To,
Respondents/Opponents No.
3) Vinnakota Durga Prasad (age 44y) S/o Ramanujayya, Occ: Junior Assistant, D.No:8-114,Madhulavari Street, Kankipadu, Krishna Dist-521151.
4) Gurindapalli Jayaraju (age 47y) S/o Bakkaiah, Occ: Assistant Manager, D.No:54-17-17, Varalakshmi Nagar, Near Govt I.T.I Collage, Vijayawada (Urban), Krishna Dist-520008.

పై నెంబర్ పిటిషన్ నందు 3 మరియు 4 వ రెస్పాండెంట్లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

ప్రకటన

నా క్లయింట్, వంగవోలు వెంకట దుర్గ ప్రసాద్, S/o. (లేటు), V.నాగ భూషణం చారి, మెయిన్ రోడ్, కొండపల్లి, 521228, N.T.R జిల్లా, A.P. Ph.No. 8977660007 వారి సంజాయిషితో యవద్మందికి తెలియజేయడం ఏమనగా "మా క్లయింట్ తాలూకు ఒరిజినల్ రిజిస్టర్డ్ లింక్ క్రయ దస్తావేజు No.264/2003తో పాటు ఇతర డాకుమెంట్స్ పోయినవి. ఈ డాకుమెంటులో వాసిరెడ్డి (లేటు) సీతయ్య గారి కుమారుడు లక్ష్మణ రావు, యలమంచిలి రవి కుమార్ గారి వద్ద 15.01.2003 వ తేదీన కొనుగోలు చేసి, విజయవాడ, విద్యాధరపురం విలేజ్ పోర్షన్ లోని రీ సర్వే No. 67/A,67/D లోని YV RAO ESTATES, LOTUS Plots యందు 9 వ లైన్, Plot No.317, 195 చదరపు గజములు గలది, SRO Vijayawadaలో రిజిస్టర్ కాబడినది. ఈ స్థలం రిజిస్టార్ లింక్ డాక్యుమెంట్ No.264/2003. నా క్లయింట్ తాలూకు GPA హోల్డర్ N ANATHA RAMULU, కొండపల్లి నుండి ఇబ్రహింపట్నం రింగ్ లో గల జిరాక్స్ సెంటర్ కు ఆటోలో ది. 05.03.2024 వెళుతుండగా పైన తెలిపిన డాకుమెంట్స్ తో పాటు ఇతరితర కాగితములు గల కవర్ ఆటో నుండి జారిపోయినది. తర్వాత ఎంత వెతికినాను కనబడలేదు. దొరకలేదు. కనుక సదరు దస్తావేజు మరియు ఇతర కాగితములు ఎవరికైనా దొరికితే మా క్లయింట్ కు లేదా GPA హోల్డర్ N ANATHA RAMULU గారికి అందజేసినచో తగిన పారితోషికం ఇవ్వగలవారము, అడ్రెస్స్‌తో పాటు ఫోన్ నెంబర్ ఇవ్వడమైనది. దయచేసి తెలియపరచగలరు.

Ibrahimpatnam
08.03.2024

ఇట్లు
S.A. మజీబ్‌పాషా,
Advocate
Ibrahimpatnam, Vijayawada,
N.T.R District - 521456
(Mobile No. 8309554604, 8977660007)

Suit summons
IN THE COURT OF THE HON□BLE III ADDL.JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S No: 1178 / 2021

Between:
STATE BANK OF INDIA, Treasury Branch,2/14 Brodipet ,Guntur Rep.by its Chief Manager ....Plaintiff
And
Maddi Sarala ....Defendant

To,
Maddi Sarala, W/o.A.Narayana, R/o.H.No.21-12-71, 2 nd lane, Kobbari thota, Madhura Nagar, Vijayawada - 520111, Vijayawada JCJC

పై నెంబరు దావాను వాది ఐన బ్యాంకు వారు తమ లోను బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేసియున్నారు.అందుపై మీకు అనేక పర్యాయములు సమన్లు(కోర్టు నోటీసులు) పంపినను బుద్ధిపూర్వకంగా తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియ జేయమని పై దావాను ది:25-03-2024కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:25-03-2025

దేశిరాజు వెంకట సాయి నాథ్,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు,
సెల్: 9440181424

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.122/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Velagapudi Sirisha, And Others
.... Respondents/Opponents

To,
Respondents/Opponents No.2)
Sankavarapu Ganapati Rao, (age 52y), S/o Anjaneyulu, Occ: Junior Assistant, D.No:182,Kuchikalayalapudi,Gudlavalleru, Gandhi Asramam, Krishna(Dist)-521322.

పై నెంబర్ పిటిషన్ నందు 2 వ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

మొబైల్ వ్యసనంతో చిన్నారుల్లో సమస్యలు

మాట్లాడుతున్న చిన్నపిల్లల మానసిక వ్యాధుల వైద్య నిపుణురాలు కె.మానస

ఆరోగ్య సదస్సులో డాక్టర్ మానస

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: 'చిన్న పిల్లల్లో మొబైల్ వ్యసనం వాళ్ల అభివృద్ధికి ఆటంకం. మానసిక ఎదుగుదల, శారీరక ఎదుగుదల మొబైల్ వ్యసనంతో దెబ్బతింటున్నాయి. తల్లిదండ్రులు ఈ డిజిటల్ యుగంలో పిల్లలు ఇటువంటి వ్యసనాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి' అని ప్రముఖ చిన్నపిల్లల మానసిక వ్యాధుల వైద్య నిపుణురాలు కె.మానస పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డా. సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని 'డిజిటల్ యుగంలో చిన్నారులు' అంశంపై మాట్లాడుతూ, ఆరు నెలల వయస్సులోనే మొబైల్ చూడటానికి చిన్నారులు అలవాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఫోన్‌కి బానిస కావడంతో తిండి మీద కూడా ధ్యాస తగ్గిపోయిందని, వాళ్ళల్లో పౌష్టికాహార లోపాలు అధికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ప్రతి 40 నిముషాలకి ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఇతరులతో మాట్లాడటం తగ్గిపోయి వాళ్ళల్లో మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మారు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ వి యన్ కొంజేటి బాల శివ ప్రసాద్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా విస్తత సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం పేదల కు చీరలు, దుప్పట్లు, పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ గాదె మోహన్ బాబు, జెడ్ సీ కె.వి నర్సింహరావు, డిపిఓలు సుదర్శన్, కారుమూరి సాయి దిలీప్, తిరువీధి సుబ్బారావు, చార్టెడ్ ప్రెసిడెంట్ చిట్టూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు మండలం గూడూరు గ్రామ హై స్కూల్ గ్రౌండ్లో వైయస్సార్ చేయూత,1084 మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పెడన నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము, కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామానికి చెందిన మావుళ్లి చిరంజీవి ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితం అయ్యాడు. కుటుంబ పోషణ, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి శ్రీ రామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్‌నాయుడు తన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. అనంతరం రూ.5 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ మెంబెర్ చందన రంగారావు, గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, కొక్కిలిగడ్డ సవులు, ఏసుబాబు, శ్రీను, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో చెత్త డంపింగ్

శారదానగర్ సమీప నివాసితులకు ఇబ్బందులు

ప్రజాశక్తి-కంకిపాడు

పునాదిపాడు గ్రామ పంచాయతీ సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. పునాదిపాడు గ్రామపంచాయతీ పరిధిలోని శారదనగర్ సమీపంలో లేఅవుట్ నెంబర్ 7/2006లో ఖాళీస్థలాలు ఉన్నాయి. వాటికి సమీపంలో శారద నగర్‌లో కొంతమంది ఇళ్లు నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్నారు. గత ఆరు సంవతరాలుగా పంచాయతీ సిబ్బంది పంచాయతీ ట్రాక్టర్‌లతో గ్రామంలో సేకరించిన వ్యర్థాలను, చెత్తను శారదనగర్ సమీపంలోని లేఅవుట్‌లోని ఖాళీ స్థలాల్లో వేస్తున్నారు. దీనిపై పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. కొంత చెత్తను పక్కనే ఉన్న కామన్ సైట్ లో కూడా వేస్తున్నారు. లేఅవుట్ నెంబర్ 7/2006 కామన్ సైట్‌ను పార్క్‌కు మాత్రమే వాడాలి అని అప్పట్లో లేఅవుట్ ఓనర్స్ పంచాయితీకి రిజిస్ట్రేషన్ చేశారు. అయినా నిబంధనలకు విరుద్ధంగా ఓపెన్ స్పేస్‌లో పంచాయతీ సిబ్బంది గ్రామంలో సేకరించిన చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. దీనిపై పంచాయతీ అధికారులను ప్లాట్ ఓనర్స్, నివాసితులు ప్రశ్నిస్తే ఏదో కారణాలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు. చెత్తను కాల్చడం వలన సమీప నిర్వాసితులు అనారోగ్యం పాలవుతున్నారు. సమీప నిర్వాసితులు కాలుష్య నివారణ యంత్రాలు ఇళ్లలో వాడుతున్నారంటే పరిస్థితి ఏ విధంగా అర్థం చేసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా చెత్త వ్యర్థాలను వేయడం ఆపాలని పంచాయతీ అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు. లేదంటే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

కొండపల్లి విద్యార్థినులకు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ విద్యార్థులు నలుగురు కోరమాండల్ వారి బాలికల ప్రతిభా పురస్కారం అందుకున్నారు. కే.మేఘన, ఎం.కీర్తన, బి.ఉషారాణి, టి వెన్నెల ప్రథమ పురస్కారంగా రూ.5 వేలు మరియు ద్వితీయ పురస్కారంగా రూ.3,500 అందుకొని పాఠశాలకు మంచి పేరు తెచ్చారు అని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. శనివారం యమ్‌బివికె భవనం లో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా జి.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాలికా విద్య వికాసానికి చదువే మూలం అనే లక్ష్యంతో కోరమాండల్ గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ స్కీమ్ లో భాగంగా నగదు రూపంలో బహుమతులు ప్రధానంగా తోడ్పడతాయి అని చెప్పారు. ప్రతిభా పాటవాలు కలిగిన వారి విద్య విజయవంతంగా కొనసాగించటానికి ఈ కోరమాండల్ స్కాలర్ షిప్స్ అందిస్తున్నట్లు తెలిపారు. తెలుగు ఉపాధ్యాయులు దామెర్ల నరసింహారావు అధ్వర్యంలో బహుమతి పురస్కారానికి హాజరైనట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత వీరికి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులకు ధన్య వాదాలు తెలిపారు.

చేయూత చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల: నాలుగో విడత చేయూత పథకంలో నిధులు మహిళల ఖాతాల్లో వేయడం జరిగిందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని పమిడిముక్కల ఉన్నత పాఠశాలలో నాలుగో విడత చేయూత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ అమ్మఒడి, నాడునేడు, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను సిఎం జగన్ అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజా, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, సొంటి వెంకటేశ్వరావు, పాతూరి చంద్రపాల్, ఎంపీటీసీ గురుంజపల్లి వంశీ, కంభం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం చిన్నఅవుటపల్లి గ్రామంలో 'నేను సిద్ధం మన బూతు సిద్ధం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి రామిశెట్టి వెంకటేశ్వరావు తుల్లిమెల్లి ఝాన్సీ, ఐప్యాక్ టీం పాల్గొన్నారు. వైయస్ జగన్మోహనరెడ్డి అమలు చేసిన అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అమ్మవడి, చేయూత, అసరా , ఫింఛన్, ఇంటింటికి రేసన్, పేదలందరికి ఇళ్ల పథకాలు ఇంటంటికీ అందించడం వల్ల చాలా సంతోషంగా ఉన్నట్లు ప్రజలు చెబుతున్నారని ఆర్ వెంకటేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి కన్వీనర్ వినయ్ కుమార్, సచివాలయం కన్వీనర్ రాజశేఖర్, గొల్ల రంజిత్ బూత్ కమిటీ కన్వీనర్ అబ్బూరి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ఇళ్లపట్టాలు పంపిణీ

వన్‌టౌన్ : 48 డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లు అత్తులూరి ఆదిలక్ష్మి పెద్దబాబు ఆధ్వర్యంలో 1200 ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను లబ్ధిదారులకు వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ షేక్ ఆసిఫ్ అన్నారు. శనివారం ఈ కార్యక్రమంలో కొరగంజి భాను, పిల్లా సూరిబాబు వెంకటలక్ష్మి వరలక్ష్మి అమర్నాథ్ కె.నాగు కె.గురుమూర్తి సిహెచ్.జగదీష్ చంటి ముస్తఫా మెహర్‌రాజ్ ఆర్.శీను హరి భాస్కర్ ఇ. శీను సూరిబాబు శివాజీ గాలి దుర్గారావు పాల్గొన్నారు.

దళిత ద్రోహి జగన్ : కొలికపూడి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): దళితుల ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్ కొలికపూడి శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం టిడిపి, జనసేన ఆధ్వర్యంలో దళిత చైతన్య శంఖారావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎందుకు నిలిపివేశారో చెప్పాలన్నారు. ఇదేనా ఎస్సీ, ఎస్టీ, బీసీలపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న ప్రేమ అని ప్రశ్నించారు. మచిలీపట్నానికి వచ్చిన ప్రతి రూపాయిని తన నియోజకవర్గ ప్రజల కోసం మాత్రమే వినియోగించిన ఒకే ఒక్క నాయకుడు కొల్లు రవీంద్ర అన్నారు. కానీ పేర్ని నాని మాత్రం ఈ మచిలీపట్నం ను ఒక ఆదాయ వనరుగా మార్చుకున్నాడన్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దళితులకి న్యాయం జరిగింది ఒక్క టిడిపితోననే అన్నారు.కేవలం దళితులను కిరాతకంగా చంపడం మాత్రమే వైసిపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో దళిత జాతి శక్తి ఏంటో ఈ ప్రభుత్వానికి చూపించాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఈ సభలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరాన్ని కరుణిస్తారా సిఎం సారూ...!

7 వీక్షణం

పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా నగరంలో ఎక్కడ చూసినా సమస్యలే. 12న లేదా 13న కృష్ణానది రిటైనింగ్ వాల్ ప్రారంభోత్సవానికి రానున్న సిఎం సారు నగరాన్ని కరుణిస్తారా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి తన పదవీకాలంలో చివరి సారిగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విజయవాడ నగరానికి విచ్చేస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ శనివారం అధికారికంగా వెల్లడించడంతో పాటు ఆ సందర్భంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్, నగర పోలీసు కమిషనర్, నగర కమిషనర్, ఇతర ప్రజాప్రతినిధులు పరిశీలించారు. అయితే అధికార వైసిపి అటు రాష్ట్రంలో ఐదు సంవత్సరాలు, ఇటు విజయవాడ నగరపాలక సంస్థలో రెండున్నరేళ్లకు పైగా అధికారంలో ఉంది. ఇక రేపో మాపో సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ కూడా రాబోతుంది. ఆ తరువాత అన్ని రాజకీయ పక్షాలు ఎన్నికల సుడిగుండంలో మునిగితేలుతాయి. అయితే ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో విజయవాడ నగర ప్రజలకు ఒరిగిందేమన్నా ఉందంటే అది పన్నుల బాధుడు తప్ప...మరొకటి లేదని చెప్పక తప్పదు. రూ.460 కోట్ల కేంద్ర ప్రభుత్వం నిధులతో 2017లో ప్రారంభమైన స్ట్రామ్ వాటర్ డ్రైనేజి స్కీమ్ పనులు గత ఏడాది నుంచి పూర్తిగా నిలిచిపోయాయి. చేసిన పనులకు బిల్లులు రాక, ఏకంగా తన అకౌంట్‌నే ప్రభుత్వం రద్దు చేయడంతో చేసేది లేక ఈ స్కీమ్‌ను చేపట్టిన ఎల్ అండ్‌టి కంపెనీ అన్నీ సర్దుకొని ఏడాది క్రితమే వెళ్లిపోయింది. ఈ స్కీమ్‌కు సంబంధించిన రూ.289 కోట్లు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం వద్దనే ఆగిపోయినా వాటిని తెప్పించడానికి స్థానిక వైసిపి ఎమ్మెల్యేలు, నగర మేయర్, కార్పొరేటర్లు ఏ విధమైన ప్రయత్నం చేయక పోవడం గమనార్హం. ఇటువంటి పరిస్థితుల్లో అధ్వాన్నంగా తయారయిన డ్రైనేజి వ్యవస్థతో ప్రతి వర్షాకాలంలో ఏ చిన్న వర్షం కురిసినా పలు ప్రాంతాలు నీటి ముంపుకు గురవుతున్న పరిస్థితి తయారయింది. నగరానికి వ్యాపార కూడలిగా ఉన్న బీసెంట్ రోడ్డులోని హన్సారీ పార్కు, చేపలమార్కెట్, తదితర ఏరియాలు మొత్తం చిన్నపాటి వర్షానికే తటాకాలుగా దర్శనమిస్తుంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'గడప-గడపకు మన ప్రభుత్వం' (జిజిఎంపి) కింద చేపట్టిన వందల సంఖ్యలోని వర్కులు మొత్తం ఆగిపోయాయి. చేసిన వర్కులకు సకాలంలో బిల్లులు రాక, చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక సదరు కాంట్రాక్టర్లు జిజిఎంపి వర్కులను మధ్యలోనే నిలిపివేసినట్లు స్వయంగా పలువురు కార్పొరేటర్లు, అధికారులు తెలుపుతున్నారు. మరొక వైపున నాడు-నేడు పనులకు కూడా నిధుల సమస్య వెంటాడుతూనే ఉంది. మరొక వైపున గుణదల ఫ్లైఓవర్ గత 15 ఏళ్ల నుంచి మొండిగోడలతో వెక్కిరిస్తూనే ఉంది. సింగ్‌నగర్ రెండవ ఫ్లైఓవర్ కాగితాలకే పరిమితం అయింది. నిర్మాణాలు పూర్తి చేయాలని సిపిఎం, ఇతర ప్రజాసంఘాలు ఇటీవల కాలంలోనే అనేక సార్లు ఉద్యమాలు నిర్వహించిన పరిస్థితి ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్డు, అంతర్గత ఫ్లైఓవర్స్, రహదారుల విస్తరణ లేక వాహన దారులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. సింగ్‌నగర్ ఏరియాలో వందలాది గృహాలకు రిజిస్ట్రేషన్‌తో పాటు వాటికి పట్టాలివ్వాల్సిన పరిస్థితి ఉంది. ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయి. కనీస మరమ్మతులు కూడా లేక పాదచారులు, వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన నగరపాలక సంస్థ బడ్జెట్ (2024-25) లో రూ. 125 కోట్లు అదనంగా పన్నుల భారం అధికారపక్షం మోపింది. ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులను రాబట్టలేక, ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నులతోనే నగరపాలక సంస్థను నడపాల్సి వస్తోంది. ఇటువంటి నేపథ్యంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఓట్ల కోసం చివరి సారిగానన్నా నగరానికి వరాలు జల్లు కురిపిస్తారో లేక ఉసూరుమనిపిస్తారో వేచి చూడాల్సిందే...

- రాజు

వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న మహిళలు, చిన్నారి

ఘనంగా ఫెర్టికేర్ ఐవిఎఫ్ సెంటర్ మొదటి వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : బెంజిసర్కిల్ వద్ద గల ఫెర్టికేర్ ఐవిఎఫ్ సెంటర్ మొదటి వార్షికోత్సవ వేడుకలను శనివారం హాస్పటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెర్టికేర్ ఐవిఎఫ్ సెంటర్ క్లినికల్ హెడ్ డాక్టర్ ప్రత్యూష జవ్వాది మాట్లాడుతూ సంతానలేమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో తమ క్లినిక్ మంచి విజయాలను సాధించిందని తెలిపారు. ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ ద్వారా విజయవంతంగా గర్భం దాల్చిన కాబోయే తల్లులకు మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఎంతో మంది సంతానలేమి కారణంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ తమ వద్దకు వస్తున్నారని వారికి చక్కటి చికిత్స అందించి గర్భం దాల్చడంలో తమ సంస్థ విశేష కృషి చేస్తుందని తెలిపారు. మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఫెర్టికేర్ ఐవిఎఫ్ సెంటర్ తన వద్దకు వచ్చే వారికి ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తుందని తెలిపారు. మార్చి 31వ తేదీ వరకు ఐవీఎఫ్ ప్రొసీజర్లపై ప్రత్యేకమైన 50 శాతం తగ్గింపుతో పాటు ఉచిత కన్సల్టేషన్, స్కాన్, ఐయుఐ అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఫెర్టికేర్ సెంటర్ సహ వ్యవస్థాపకులు డాక్టర్ ఉజ్వల జాస్తి, డాక్టర్ శ్రావణి రెడ్డి పాల్గొన్నారు.

డిజిటల్ హర్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రముఖ బిస్కెట్ బ్రాండ్‌లలో ఒకటైన బ్రిటానియా మేరిగోల్డ్ ప్రత్యేకంగా డిజిటల్ ఎకోసిస్టమ్ అయిన హర్ స్టోర్‌ను నగరంలో ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ హెడ్ ఎస్.ఎస్.అశోక్ తెలిపారు. మొగల్‌రాజపురంలోని డిజిటల్ ఎకో స్టోర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలిపారు. ఇటీవల కాలంలో డిజిటలీకరణకు అత్యధిక ప్రాధాన్యత అన్ని రంగాల్లో ఇస్తున్నారని ఇందులో భాగంగానే తమ సంస్థ కూడా డిజిటల్ ఎకో సిస్టమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా మహిళలకు సంబంధించి వారి వ్యాపార అవసరాలను తెలుసుకోవడంతో పాటు వ్యాపారాభివృద్ధికి కూడా కావాల్సిన సూచనలు, సలహాలు దీని ద్వారా అందచేసే అవకాశం ఉందని తెలిపారు.

స్లైస్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : రానున్న వేసవి సందర్భంగా ప్రతి ఒక్కరికీ చల్లని మామిడి పండ్లతో కూడిన జూస్‌ను అందించేందుకుగానూ స్లైస్ నూతన ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు ట్రోపికానా అసోసియేట్ డైరెక్టర్ అనూజ్ గోయల్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ, పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్లైస్ మామిడి పండ్ల రుచులను ప్రతి ఒక్కరికీ తెలియ చేసేందుకుగాను రస్ ఐసా కి బస్ నా చలేగా పేరుతో నూతన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిమచామని తెలిపారు.

గ్రామ సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో 42 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను ప్రజలచెంతకు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కిందన్నారు.

126 మందికి రూ.5.38 లక్షల స్కాలర్‌షిప్‌లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బాలికా విద్యలో భాగంగా శనివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 9వ తరగతిలో ప్రతిభ కనబరిచిన 126 మంది విద్యార్థులకు రూ.5.28 లక్షల విలువైన బాలికా విద్యా స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. ప్రస్తుతం వారంతా కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్నారు. బాలికా విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సంస్థ అనేక సంవత్సరాలుగా అన్ని జిల్లాల్లో ఈ స్కాలర్‌షిప్‌లను అందజేస్తోంది. ఈ సందర్భంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న నిరుపేద బాలికలకు ఉపకార వేతనాలు అందించి వారి చదువును ప్రోత్సహించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడంపై తమ సంస్థ దృష్టి సారిస్తోందన్నారు. ఇందుకోసం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) పథకం కింద బాలికా విద్య స్కాలర్‌షిప్‌లను కంపెనీ చేపట్టిందని ఆయన తెలిపారు. పాఠశాల స్కాలర్‌షిప్‌ల ద్వారా బాలికల విద్యకు తోడ్పడాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. విద్య, సమాజాభివద్ధి పట్ల వారి నిబద్ధతను ప్రత్యేకంగా వివరించారు. బాలికలకు సాధికారత కల్పించడంలో, సమాజంలో సానుకూల మార్పును సష్టించడంలో విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ శక్తివంతమైన ప్రసంగాలు కూడా చేశారు. 'బాలికల విద్యపై పెట్టుబడి పెట్టడం ద్వారా, మేము మా సంఘం యొక్క భవిష్యత్తు నాయకులు, మార్పు-మేకర్లలో పెట్టుబడి పెడుతున్నామ' అని ఆయన వివరించారు. ఈ పథకం కింద ఒక్కో పాఠశాలలో మొదటి ర్యాంకర్లకు రూ.5 వేలు, రెండో ర్యాంకర్లకు రూ.3,500 చొప్పున తమ సంస్థ మంజూరు చేసిందని కోరమాండల్ ఇంటర్నేషనల్ రీజినల్ బిజినెస్ హెడ్ కేఎస్ ఆర్ చక్రవర్తి వివరించారు. ఈ మొత్తాలను ఇప్పటికే తెరిచిన సంబంధిత బాలికల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు ఆయన తెలిపారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డీజీఎం సచ్చిదానందరెడ్డి, మేనేజర్లు హరి, మురళి, శ్రీను, హెచ్ ఆర్ కె సుధాకర్, గాయత్రి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ అందుకున్న విద్యార్థులతో అధ్యాపక సిబ్బంది

బెస్ట్ ఆగ్రోలైఫ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వ్యవసాయ రసాయన పరిశ్రమలో అగ్రభాగాన ఉన్న బెస్ట్ ఆగ్రోలైఫ్ ఆధ్వర్యంలో నగరంలోని ఓహోటల్‌లో శనివారం రైతులకు మెగా ఫీల్డ్ డే పేరుతో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రాంతీయ సేల్స్ మేనేజర్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పద్ధతులు, మార్పులు, అధునిక మందులు వాటి గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో వస్తున్న పురోగతి, సిటిజెన్, వార్డెన్, పైమాక్స్, యాక్సెమాన్, ట్రైకలర్ వంటి అత్యాధునిక ఉత్పత్తుల గురించి బెస్ట్ ఆగ్రో లైఫ్ నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ సారా నర్సయ్య తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి 110 మందికి పైగా ప్రగతిశీల రైతులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

సంధ్య కంటి ఆసుపత్రిలో జర్మన్ టెక్నాలజీ చికిత్సలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : నేత్ర వైద్య రంగంలో విశేష ఖ్యాతి గడించిన సంధ్య కంటి ఆస్పత్రిలో అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. కళ్లజోడు, కాంటాక్ట్ లెన్స్‌ల నుంచి శాశ్వతంగా విముక్తి కలిగించేలా అంతర్జాతీయ స్థాయి పర్సనలైజ్డ్ జర్మన్ టెక్నాలజీ లాసిక్ చికిత్సలను సంధ్య కంటి ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యారావుపేట, కాళేశ్వరరావు రోడ్‌లోని సంధ్య కంటి ఆసుపత్రిలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మునగపాటి భార్గవ్ రామ్ మాట్లాడుతూ సంధ్య కంటి ఆసుపత్రి ద్వారా గడచిన మూడున్నర దశాబ్దాలుగా ప్రజలకు నేత్ర వైద్య చికిత్సలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, ప్రపంచ శ్రేణి కంటి చికిత్సలను ప్రజలకు చేరువ చేశామని తెలిపారు. అత్యంత అనుభవజ్ఞులైన నేత్ర వైద్య నిపుణుల ఆధ్వర్యంలో, నేత్ర సంబంధ వ్యాధులకు నాణ్యమైన చికిత్సలను అందిస్తున్నామని భార్గవ్ రామ్ అన్నారు. ప్రముఖ లాసిక్ చికిత్సా నిపుణులు డాక్టర్ శశికపూర్ మాట్లాడుతూ.. సంధ్య కంటి ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిన జర్మన్ టెక్నాలజీ లాసిక్ విధానం ద్వారా దృష్టి లోపాలను అత్యంత ప్రభావవంతంగా పరిష్కరించొచ్చని, అత్యంత కచ్చితత్వం కలిగిన ఈ అత్యధునాతన చికిత్స ద్వారా కళ్లజోడు, కాంటాక్ట్ లెన్స్‌ల వినియోగం నుంచి స్వేచ్ఛ లభిస్తుందని తెలిపారు. లాసిక్ చికిత్సలతో పాటు ఐసీఎల్, పిడియాట్రిక్ ఐ కేర్, ఆక్యులర్ కాస్మోటాలజీ, గ్లకోమా, ఫెమ్టోసెకండ్ లాసిక్, డయాబెటిక్ రెటినోపతి, బొటాక్స్, కేటరాక్ట్, మెల్లకన్ను సమస్యలకు అత్యున్నత శ్రేణి చికిత్సలు తమ ఆసుపత్రిలో లభిస్తాయని వివరించారు. విద్యార్థులు కళాశాల గుర్తింపు కార్డు ఆసుపత్రిలో చూపించి రాయితీ సౌకర్యం పొందొచ్చన్నారు. ఈ సమావేశంలో సంధ్య కంటి ఆసుపత్రి సెంటర్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భార్గవ్ రామ్

అంగన్వాడీ కేంద్రాల్లో హెల్త్ చెకప్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ చెరువు బజా రు అంగన్వాడీ కేంద్రంలో శనివారం హెల్త్ చెకప్ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హెల్త్ చెకప్ చేయించుకున్నారు. ఎఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మహిళలు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.